జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 10 సెప్టెంబర్ 2026 పేజీలు:19





## పి ఆర్ టి యు ని వీడి తపస్ లోకి భారీగా ఉపాధ్యాయుల చేరికలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ సిద్ధాంతం మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘ పనితీరు పట్ల ఆకర్షితులైన మిర్యాలగూడ డివిజన్ లోని తెలంగాణ పి ఆర్ టి యు నాయకులు, ఉపాధ్యాయులు భారీ స్థాయిలో ఆ సంఘాన్ని వీడి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) లో చేరారు.

వివరాలు 2లో



# దళితుల పట్ల వివక్ష ఎందుకు?

- రాజ్యాంగం ముందు అందరూ సమానమే..- రాజ్యాంగం కల్పించిన గౌరవం, సమానత్వాన్ని కాపాడాలి..
- దళిత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ..
- బీఆర్ఎస్, బి జె పి నేతలు చేసిన వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయి..
- దళితులను అవమానిస్తే సహించేది లేదు..
- రోడ్లు భవనాలు అండ్ సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**నల్గొండ సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ గౌరవ స్పీకర్‌పై బీఆర్ఎస్, బి జె పి నేతలు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా దళిత సోదరులు నిరసన వ్యక్తం చేస్తే దానిని శుద్ధి కార్యక్రమంగా పేర్కొనడం ఏ రకమైన రాజకీయ సంస్కృతికి నిదర్శనమని ప్రశ్నించారు. అదేవిధంగా ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూర్చున్న వేదికను మరుసటి రోజు శుభ్రం చేయడం తల్లిని అవమానించడం వంటి ఘటనలు కూడా తీవ్రంగా ఆలోచించాల్సిన అంశమన్నారు.

మిగతా 2 లో

# పేపర్‌బాయ్ నుంచి డాక్టరేట్ వరకు!



- పేదరికాన్ని జయించి ఉస్మానియా నుంచి పీహెచ్‌డీ
- ఉద్యోగం కంటే ప్రజా ఉద్యమానికే ప్రాధాన్యం..

రిజర్వేషన్లపై పరిశోధనతో డాక్టరేట్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

పేదరికం.. కూలీ పనులు.. తెల్లవారుజామున పేపర్లు వేసిన రోజులు.. మరోవైపు ప్రజా సమస్యలపై పోరాటం.. ఇవేవీ తుంగతుర్తికి చెందిన డా. పాల్వాయి నగేష్ లక్ష్యానికి అడ్డుకాలేదు. కష్టాలను ఎదుర్కొంటూనే చదువును కొనసాగించి, నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.పాల్వాయి ఎల్లయ్య, రమనర్సమ్మ దంపతుల కుమారుడైన నగేష్ చిన్నతనం నుంచే చదువులో ప్రతిభ కనబరిచారు. తండ్రి మరణంతో కుటుంబ భారం ఆయనపై పడింది. ఆర్థిక ఇబ్బందుల మధ్య పేపర్‌బాయ్‌గా, భవన నిర్మాణ పనుల్లో, క్యాటరింగ్‌లో పనిచేస్తూనే చదువును కొనసాగించారు. విద్యాసంస్థల సహకారంతో ఉన్నత విద్యను అభ్యసించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ సోషియాలజీ పూర్తి చేసిన ఆయన మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

మిగతా 2 లో

# పేపర్‌బాయ్ నుంచి డాక్టరేట్ వరకు!

మొదటిపేజీ తరువాయి

మిలియన్ మార్చ్, సాగరహారం తదితర ఉద్యమాల్లో విద్యార్థులను సమీకరించారు. పోలీసుల లాఠీ దెబ్బలు, కేసులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. ఉద్యోగ అవకాశం వచ్చినప్పటికీ ప్రజా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చారు.దళిత, బహుజన హక్కుల కోసం పలు ఉద్యమాల్లో పాల్గొన్న నగేష్.. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద దళిత







పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్‌ల కోసం కూడా పోరాడారు. తుంగతుర్తి ప్రాంత ప్రజా సమస్యలపై 'దగాపడ్డ తుంగతుర్తి బిడ్డ తిరుగు యాత్ర' చేపట్టారు. 2018లో తుంగతుర్తి నుంచి బహుజన లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేశారు.ప్రజా పోరాటాలతో పాటు ఉన్నత విద్యను కొనసాగిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగంలో 'భారతదేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ' అంశంపై పరిశోధన చేశారు. పరిశోధన గ్రంథాన్ని సమర్పించడంతో విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది.సెప్టెంబర్ 8న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవంలో డా. పాల్వాయి నగేష్ పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. పేదరికం నుంచి పేపర్‌బాయ్‌గా మొదలైన ప్రస్థానం.. ప్రజా ఉద్యమాల మధ్య సాగి.. డాక్టర్ స్థాయికి చేరడం ఆయన పట్టుదలకు నిదర్శనంగా నిలిచింది.

# పి ఆర్ టి యు ని వీడి తపస్ లోకి భారీగా ఉపాధ్యాయుల చేరికలు

మొదటిపేజీ తరువాయి

వారికి సభ్యత్వంను తపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్ అందజేశారు. మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జి తలకొల శ్రీనివాస్ రెడ్డిఅధ్యక్షతన నిర్వహించిన డివిజన్ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ లో బలమైన నాయకులుగా పేరుపొందిన గుడిపాటి కోటయ్య మరియు ధీరావత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో డివిజన్ లోని వివిధ మండలాల నుండి అలుగోముల శ్రీనివాస్,డొంకల వెంకటేశ్వర్లు, చిలుక నరేందర్ రెడ్డి,కర్నాటి రామిరెడ్డి, చనుమోలు లక్ష్మీనారాయణ,ధారగాని జనార్ధన్,బంటు నాగేందర్, బీసం వెంకటేశ్వర్లు,శ్రీను నాయక్,ధూపాటి రాజశేఖర్, నిమ్మనగోటి నాగమణి, ఆవుల వెంకటేశ్వర్లు, దాసరాజు మధు కోడి, చంద్రశేఖర్ లు సభ్యత్వం స్వీకరించడమైనది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం,సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతినభూనారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరామ్,యామిని వెంకటేశ్వర్లు,కొండ లింగయ్య ,సాకేత్‌తో రాము,వివిధ మండలాల తపస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# దళితుల పట్ల వివక్ష ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

దళితుల పట్ల వివక్ష, అవమానాలకు ఇంకా ఎంతకాలం తావిస్తారని ప్రశ్నించారు.రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, హక్కులు కల్పించిందని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలపైనా, ప్రతి ఒక్కరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతాం

## - బి ఆర్ ఎస్ యువజన నాయకుడు రమావత్ వినోద్ నాయక్

**దామరచర్ల, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి ఎండగడతామని బిఆర్ఎస్ యువజన నాయకుడు రమావత్ వినోద్ నాయక్ అన్నారు. దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్లు పొందిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నాగార్జునసాగర్ ఆయకట్టు రైతుల నీటి హక్కులను కాపాడడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, సాగర్ ప్రాజెక్టుకు తగిన నీరు అందించకుండా రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారని, తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల పోలీసుల వ్యవహారాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాస ప్రాంగణం వద్ద చోటుచేసుకున్న ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగత దాడులు, ఉద్రిక్తతలకు తావు ఇవ్వడంప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలనుపూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతులు, మహిళలు, విద్యార్థులు,నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినోద్ నాయక్ డిమాండ్ చేశారు.ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్షంపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన మరింత బలంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గణేష్‌పహాడ్ సర్పంచ్ రాతల రమేష్, కొండారపు నాగేశ్వర్ రావు, యువజన నాయకులు రఫీ, బైరం గోపి, టక్కు రమేష్, ఆడోత్ బాల నాయక్, కొండారపు శ్రీను, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల పోరుబాటను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి) :**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న 1000 రోజుల దగా పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టిన వారం రోజుల పోరుబాటకార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నేత రమావత్ రవీంద్ర కుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, యువత, మహిళలు మరియు నియోజకవర్గ ప్రజలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు ప్రకటించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... తనపై ఉన్న గౌరవం, అభిమానంతో పార్టీ శ్రేణులు తమ వ్యక్తిగత పనులను సైతం పక్కనపెట్టి, ప్రజా పక్షాన నిలబడి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలులో వారి వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఈ పోరుబాట ఎంతగానో దోహదపడిందని, దీనికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై నా పోరాటం ఎప్పటికీ ఆగదు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజల హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరింత బలమైన ఉద్యమాలు, పోరాటాలు కొనసాగిస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గరిడేపల్లి పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం

### - మగ శిశువుకు జన్మనిచ్చిన గర్భిణి.. తల్లీబిడ్డ క్షేమం

**గరిడేపల్లి, సెప్టెంబరు 09 (ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి సాధారణ ప్రసవాన్ని విజయ వంతంగా నిర్వహించారు. రేగుల గడ్డ తండాకు చెందిన జాటోతు స్వాతి,చిన్ను దంపతులకు రెండో కాన్పులో మగ శిశువు జన్మించా డు.బుధవారం ఉదయం 11.35 గంటలకు స్వాతికి ప్రసవం జరగ గా, శిశువు 2.5 కిలోల బరువు తో జన్మించాడు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.ప్రసవ వేదనతో పీహెచ్‌సీకి వచ్చిన స్వాతిని వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించారు. డాక్టర్ సంతోష్‌కుమార్, స్టాఫ్‌నర్స్ యశోద ఆధ్వర్యంలో సాధారణ ప్రసవం సురక్షితంగా నిర్వహించారు. ప్రసవం అనంతరం తల్లీబిడ్డ ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పరిశీలించారు.పుట్టిన వెంటనే టీకాలు.. తల్లిపాలపై అవగాహనశిశువు జన్మించిన వెంటనే ఇవ్వాల్సిన టీకాలను వైద్య సిబ్బంది అందించారు. అనంత రం శిశువుకు తల్లిపాలు పట్టించా రు.పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుకు కలిగే ప్రయోజనాలను తల్లికి వివరించారు. తల్లి, శిశువుకు అవసరమైన వైద్య సేవలు అందిస్తూ పర్యవేక్షణ కొనసాగించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు ప్రసవానికి ముందస్తు పరీక్షలు, ప్రసవ సమయంలో వైద్య సేవలు, ప్రసవానంతర సంరక్షణ వంటి సేవలు అందుబాటులో ఉండటం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరం గా మారింది.గర్భిణులు ప్రసవం కోసం చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బొల్లెపల్లి భాస్కరరాజు, పీహెచ్ఎన్ రంగమ్మ, ఎంఎల్‌హెచ్ పీ అశోక్, ఆయా నరసమ్మ తదితరులు పాల్గొని తల్లి, శిశువు ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు. సాధారణ ప్రసవం విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## జాగృతిలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**భువనగిరి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

స్థానిక జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్,సింగన బోయిన మల్లేశం ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజాకవి,స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు కాళోజి నారాయణరావు జన్మదినాన్ని పురస్క రించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ ఆయన చిత్రపటానికి పూల మాలవేసి మాట్లాడుతూ "నా గొడవే నా కవిత" అన్యాయాన్ని ఎదిరించడమే నిజమైన జీవితం లిప్రజల గొంతుకే నా గొంతుక పుట్టుక నీది చావు నీది బతుకశీత దేశానిది అనే నినాదంతో విద్యార్థులు ఇలాంటి వ్యక్తులను స్మరించు కుంటూ ఆదర్శంగా తీసుకుంటూ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేష్ ఇస్తారి,సుధా కిషోరీ మరియు అధ్యాపక బృందం మరియు (విద్యార్థులు) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఖబర్దార్!

## - దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
## - బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి
## - తుంగతుర్తి లో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు





**తుంగతుర్తి, సెప్టెంబర్ 9,(ప్రజా జ్యోతి):** దళిత స్పీకర్ ను అవమానించేలా బిఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మండిపడ్డారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దళితుడైన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నే కాకుండా యావత్ దళిత జాతి తల్లులు బాధపడేలా అహంకార పూరిత మాటలు మాట్లాడిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ అధ్యక్షుడు తప్పట్ల శంకర్ ఆధ్వర్యంలో దహనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... అసెంబ్లీ స్పీకర్ గా గౌరవప్రదమైన రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే ఆయనను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ స్పీకర్ పదవికి అత్యంత గౌరవం హోదా ఉంటుందని, అలాంటి ఉన్నత స్థానంలో ఉన్న దళిత బిడ్డపై వ్యక్తిగతంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం తాతా మధు రాజకీయ సంస్కారానికి అద్దం పడుతుందని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కెసిఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి వెళ్లిన దళిత నాయకులపై దాడులను ఖండించారు. కెసిఆర్ ఫామ్ హౌస్ కు దళితులు వస్తే అపశకనం అని పసుపు నీళ్లతో శుద్ధి చేయించడానికి ఖండిస్తూ ఇది వాళ్ళ సంస్కారం అని అన్నారు. దళితుడు స్పీకర్ గా ఉంటే ఓర్చుకోలేని కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలకు కావడం లేదని విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకొని తమ బాధలు అసెంబ్లీలో వ్యక్తపరిచి సమస్యలను తీరుస్తారనుకుంటే అసెంబ్లీకి రాకుండా కుటిల రాజకీయాలు చేయడం బిఆర్ఎస్ నాయకులకే చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి ఎక్స్ రోడ్ తండా సర్పంచ్ గుగులోతు జ్యోతి రాము, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల కమిటీ అధ్యక్షురాలు పులి సత్తమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక రామచంద్రు, దీప్లా నాయక్, దాసరి శ్రీను, పులిగుజ్జ యాకయ్య, కొండ పరశురాం, కొమ్ము అంజయ్య, పోడేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి 3వ వార్షికోత్సవం మహా అన్నదానాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి) :** దేవరకొండ పట్టణ పరిధిలోని ముత్యాలమ్మ బజార్‌లో కొలువైన శ్రీ ముత్యాలమ్మ తల్లి మూడవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం వడ్త్య రమేష్ వ్యక్తిగత ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్త్య రమేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుండాల అంజయ్య యాదవ్, నేతల వెంకటేష్, పంగ అజయ్, నక్క వెంకటేష్, పెద్దిశెట్టి సత్యం, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రామావత్ రమేష్, నీలా రవి, బాలాజీ, అరుణ్, చింటూ, కోటేష్, దుర్గా, అయ్యగారు ఫణి, మహేష్, శివ మరియు నియోజకవర్గ భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








## తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చర్యలు తీసుకోవాలి బీఆర్ఎస్ నేత జర్పుల లోక్య నాయక్ డిమాండ్

**చందంపేట, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ జాతిపిత, మలిదశ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై నిస్సిగ్గుగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుడు జర్పుల లోక్య నాయక్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ తరపున చందంపేట మండల పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే, తప్పు చేసిన అధికార పార్టీ ఎమ్మెల్యేపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, శాంతియుతంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై కక్షసాధింపు చర్యలకు దిగడం దుర్మార్గమన్నారు. ఈ రోజు ఉదయం 5 గంటలకే పోలీస్ అధికారులు తనను అక్రమంగా, ముందస్తు (ప్రివెంటివ్) అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జర్పుల లోక్య నాయక్ మాట్లాడుతూ, తప్పు చేసిన కాంగ్రెస్ నాయకులను విడిచిపెట్టి, నీతి నిజాయితీతో ప్రజల కోసం పనిచేస్తున్న బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం. అధికార బలంతో విపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తగిన



గుణపాఠం చెప్పడం ఖాయం, అని హెచ్చరించారు.

# కాళోజీ సాహిత్యం ఆచరణీయం..

## - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.- జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులు..

## - ప్రజాకవి ఆశయాలతో సన్మార్గంలో పయనించాలి..-కాళోజీ కలం.. తెలంగాణకు చైతన్యం..

## - సాహిత్యంతో ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించారు..

**నల్గొండ, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**
ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు సాహిత్యం సమాజానికి మార్గదర్శకమని, ఆయన రచనలు ఆచరణీయమని జిల్లా కలెక్టర్ బి.







చంద్రశేఖర్ అన్నారు.కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్న పద్యంలోనే మహా వృక్షమంత అర్థాన్ని చెప్పగలిగిన గొప్ప కవి కాళోజీ అని కొనియాడారు.తెలంగాణ సాహిత్యం, తెలంగాణ ఉద్యమానికి కాళోజీ రచనలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. కాళోజీ, దాశరథి, వేమన వంటి మహాకవుల రచనలు మన జీవన గమనానికి మార్గనిర్దేశం చేస్తాయని తెలిపారు. కాళోజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్ఓ దశరథ్, ఏఓ మోతిలాల్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజి జీవితం ఆదర్శనీయం

## - కాళోజి ఆలోచన విధానాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి - హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,సెప్టెంబర్9(ప్రజా జ్యోతి)**
ప్రజా కవి కాలోజీ నారాయణరావు తన కలం ద్వారా ప్రజల్లో చైతన్యం వచ్చారని,ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని బుధవారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాష దినోత్సవాన్ని కాళోజి జయంతి సందర్భంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.ప్రజల సమస్యలు,ఇబ్బందులను తన రచనల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువెళ్లి వారిలో చైతన్యం నింపిన మహనీయుడు కాళోజి నేటితరానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు చేరుపల్లి ముత్యాలు, దెపావత్ ప్రసాద్ నాయక్, కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,కడమంచి శ్రీను,చిట్టిప్రోలు కరుణాసాగర్, మజాహర్ మొహినిద్దీన్, ఎడవల్లి రంజిత్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య రాకుండా చర్యలు


## - పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..

## - నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి ):**
ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి ఎంపీడీవోలు, ఎంపీఓలతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వాటర్‌వర్క్స్‌ను నిరంతరం పరిశీలించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
చేయూత పింఛన్ల అర్హులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయో లేదో తెలుసుకోవాలని సూచించారు. అలాగే ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గే అవకాశం ఉన్నందున రైతు కుటుంబాలకు ఉపాధి కల్పించేలా వి.బి.జి. రాంజీ పనులను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.



గ్రామాల్లోని బోర్లు, నీటి సరఫరా వ్యవస్థలను స్వయంగా పరిశీలించి పనిచేయని బోర్లు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, ఇతర భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డీపీఓ తరుణ్ చక్రవర్తి, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# రెగట్టి రాధికకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా

**గరిడేపల్లి,సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):**




ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని టాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా,భారత్ బయోటెక్ సీఎండీ పద్మశ్రీ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పీహెచ్‌డీ పూర్తి చేసిన పరిశోధకులకు పట్టాలను ప్రదానం చేశారు.సూర్యాపేట జిల్లా కల్మల్ చెరువు గ్రామానికి చెందిన రెగట్టి రాధిక చరిత్ర విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.గోల్కొండ (15181687) కుతుబ్ షాహీల దౌత్య సంబంధాల ప్రభావాన్ని పునఃపరిశీలించడం అనే అంశంపై ప్రొఫెసర్ బి.లావణ్య పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు.ప్రస్తుతం రాధిక తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ లా కాలేజీ (పురుషులు),సంగారెడ్డిలో చరిత్ర అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.భర్త రెగట్టి అజయ్ అందించిన ప్రోత్సాహంతో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా సాధించారు.విద్యా రంగంలో మరో కీలక మైలురాయిని అధిగమించి పీహెచ్‌డీ పట్టా అందుకున్న రాధికకు కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు అభినందనలు తెలిపారు.ఆమె కృషి,పట్టుదలకు లభించిన ఈ గుర్తింపు భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు స్ఫూర్తినిస్తుందని వారు పేర్కొన్నారు.

# కంది, పత్తి పంటల సంరక్షణపై రైతులకు అవగాహన

**హాలియా,సెప్టెంబర్9(ప్రజా జ్యోతి)**

అనుముల మండలంలో 'ఆత్మ' పథకం ఆధ్వర్యంలో బుధవారం కంది,పత్తి పంటల్లో క్షేత్ర స్థాయి ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కంది పంటలో రసం పీల్చే పురుగుల నివారణ,పోషక యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.అలాగే వర్షాభావం వల్ల పత్తి పంట తేమ ఒత్తిడికి గురికాకుండా ఉండటానికి లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున 2% యూరియా లేదా నానో యూరియా లేదా 13-0-45 ఎరువును కలిపి పిచికారీ చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జిల్లాల హరిబాబు, కందుల మదన్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం. వెంకన్న,ఏఈఓలు రాములు,స్వాతి,రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ భాష,యాస,సంస్కృతిని కాపాడుకోవాలి

## - కాళోజి సాహిత్యం ప్రజల్లో చైతన్యానికి ప్రతీక- అదనపు కలెక్టర్ హరిసింగ్

**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**






తెలంగాణ భాష,యాస,సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ అన్నారు.కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, యాస, సంస్కృతి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని అన్నారు.ప్రజా కవిగా, సామాజిక ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సామాన్య ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి,వారి హక్కుల కోసం నిరంతరం పోరాడారని తెలిపారు.సమాజంలో నెలకొన్న అన్యాయాలు,అసమానతలు,ప్రజల ఇబ్బందులపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కాళోజి కీలక పాత్ర పోషించారని అన్నారు.తెలంగాణ భాష,యాసకు ప్రత్యేక గుర్తింపు,గౌరవం తీసుకురావడంలో ఆయన సాహిత్యం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.తెలంగాణ భాష మన అస్తిత్వానికి ప్రతీక అని పేర్కొన్న అదనపు కలెక్టర్ యాస అనేది కేవలం మాట్లాడే విధానం మాత్రమే కాదని,తెలంగాణ ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మాతృభాషతో పాటు తెలంగాణ యాస, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత కాళోజి సాహిత్యాన్ని చదివి ఆయన ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో ప్రేమ్‌రాజ్,బీసీ సంక్షేమ అధికారి విశాల్‌ధారా,డీఎంహెచ్ఓ వెంకటరమణ,డీడబ్ల్యూఓ నరసింహారావు,డీటీఓ రవికుమార్,డీఎస్ఓ మోహన్‌బాబుతో పాటు జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీస్ ప్రజా భరోసా

## - మహిళా భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**తుంగతుర్తి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి పట్టణంలోని విద్యాభారతి హైస్కూల్‌లో బుధవారం తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 'పోలీస్ ప్రజా భరోసా' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, మాదకద్రవ్యాల నివారణ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సూచించారు. వేధింపులు ఎదురైతే 'పోలీస్ అక్క' సేవలను వినియోగించుకోవాలని, అత్యవసర సమయంలో డయల్ 112కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఓటిపిలు, వ్యక్తిగత వివరాలు, ఫొటోలను అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోదాడలో 10 ఇళ్ల దొంగతనాలు ఛేదించిన పోలీసులు

## - రూ.60 లక్షల విలువైన బంగారం,వెండి,నగదు స్వాధీనం

## - కారు,సెల్‌ఫోన్ సహా దొంగతనాలకు ఉపయోగించిన వస్తువులు స్వాధీనం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో వరుస ఇళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని కోదాడ పట్టణ పోలీసులు,జిల్లా సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 37.2 తులాల బంగారం,470 గ్రాముల వెండి,రూ.3.60 లక్షల నగదుతో పాటు హోండా అమేజ్ కారు,వివో వై31 5జీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.60 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కె. నర్సింహ వివరాలను వెల్లడించారు.అరెస్టయిన నిందితుడు పట్నం శెట్టి రాజు అలియాస్ రాజిరెడ్డి (41), జగద్గిరిగుట్టలోని పాపిరెడ్డినగర్ కాలనీ వాసి.వృత్తిరీత్యా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.





### తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యం

సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నిందితుడు తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి దొంగతనాలకు పాల్పడేవాడని ఎస్పీ తెలిపారు.హైదరాబాద్ నుంచి ప్రయాణికులను కోదాడకు తీసుకొచ్చిన అనంతరం రాత్రి అక్కడే ఉండి,నిర్మానుష్య ప్రాంతంలో కారును నిలిపి ఇళ్లను రెక్కీ చేసేవాడని చెప్పారు.స్క్రూడ్రైవర్‌తో తాళాలు పగులగొట్టి బంగారం,వెండి,నగదును అపహరించేవాడని వెల్లడించారు.దొంగిలించిన ఆభరణాల్లో కొన్నింటిని విక్రయించగా,మరికొన్నింటిని కరిగించి,ఇంకొన్నింటిని ఫైనాన్స్ సంస్థల్లో కుదువ పెట్టి వచ్చిన డబ్బును వ్యక్తిగత అవసరాలకు,అప్పుల చెల్లింపులకు వినియోగించేవాడని తెలిపారు.పోలీసులకు చిక్కకుండా తన కారు అసలు నంబర్ ాూ 28 దీ 7770కు బదులుగా నకిలీ నంబర్ ూ 07 +జ 1612ను ఉపయోగించేవాడని పేర్కొన్నారు. నిందితుడు 2021 నుంచి కోదాడలో 10 దొంగతనాలకు, 2026లోనే ఏడు దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### వాహన తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు

బుధవారం ఉదయం దొంగిలించిన బంగారు ఆభరణాలను విజయవాడకు తరలిస్తుండగా హుజూర్‌నగర్ ఫ్లైఓవర్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీసులను గమనించిన నిందితుడు వాహనాన్ని వెనక్కి తీసుకుని తప్పించుకునేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నారు.కారు తనిఖీ చేయగా బంగారం, వెండి, నగదుతో పాటు స్క్రూడ్రైవర్లు,షూ సాక్స్‌లు లభించాయి.నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఇంటి వద్ద సీసీ కెమెరాలు,అలారం వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవాలని,ఎక్కువ రోజులు ఇంటికి దూరంగా ఉండాల్సి వస్తే విలువైన వస్తువులు, నగదును ఇంట్లో ఉంచవద్దని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.కేసుల దర్యాప్తు,నిందితుడి అరెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్,కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్,ఎస్ఐలు హరికృష్ణ,సాయిరాం,అజయ్ కుమార్‌తో పాటు సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

## - పర్యావరణహితంగా వినాయక చవితి నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితిని పర్యావరణహితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ) విగ్రహాలు,కృత్రిమ రంగుల వినియోగం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నీటి వనరులను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు.ప్రజలంతా పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఏఈఎస్ డా.పురుషోత్తం రెడ్డి,వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కరాటే మాస్టర్

**హాలియా,సెప్టెంబర్9(ప్రజా జ్యోతి**

సమాజంలో మానవత్వం మరుగున పడిపోతుందనుకుంటున్న తరుణంలో నిజాయితీతో ఓకరాటే మాస్టర్ ఆదర్శంగా నిలిచాడు.ఏటీఎంలో లభ్యమైన రూ.43 వేల నగదును ఏమాత్రం ఆశపడకుండా సరైన యజమానికి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.వివరాలలోకి వెలితే సత్యనారాయణ రెడ్డి అనే వ్యక్తి ఈ నెల 6వ తేదీ ఆదివారం హాలియాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ)ఏటీఎంలో రూ.43,000 నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చాడు.డిపాజిట్ ప్రక్రియ పూర్తయిందనుకుని ఆయన అక్కడి నుండి వెళ్లిపోయారు.అయితే సాంకేతిక కారణాల వల్ల ఆ నగదు డిపాజిట్ కాకుండా తిరిగి బయటకు వచ్చాయి.అదే సమయంలో ఏటీఎంకు వచ్చిన కరాటే మాస్టర్ తంగేళ్ల సత్యనారాయణ రాజు ఆ నగదును గమనించి వెంటనే స్పందించి ఆ సొమ్మును భద్రపరిచి,బాధితుడికి బ్యాంకు అధికారుల ద్వారా అందజేయాలని నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో బుధవారం స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ లావురి మోహన్ నాయక్ సమక్షంలో ఆ నగదును సత్యనారాయణ రెడ్డికి అప్పగించారు.పోగొట్టుకున్న నగదు దక్కడంతో సత్యనారాయణ రెడ్డి



ఉపశమనం పొందుతూ కరాటే మాస్టర్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ లావురి మోహన్ నాయక్ మాట్లాడుతూ.. సత్యనారాయణ రాజు ప్రదర్శించిన నిజాయితీ, మానవత్వం సమాజానికి ఎంతో గర్వకారణమని,ఆయన చూపిన చొరవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. అలాగే పలువురు కరాటే మాస్టర్ నిజాయితీని,మానవతా దృక్పథాన్ని అభినందించారు.

# ఆటో బైక్ ఢీ.. వ్యక్తి మృతి

**చింతలపాలెం, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :**

చింతలపాలెం మండలం శోభనాద్రిగూడెం రోడ్డులో ఆటో ను బైకు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మేళ్లచెరువు కు చెందిన ఆకారపు సత్యనారాయణ (35) బైక్ పై వెళ్తుండగా శోభనాద్రిగూడెం గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న ఆటోను బలంగా ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

# ప్రజాకవి కాళోజీకి పోలీసుల ఘన నివాళి

## తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి):**




తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ,సామాజిక చైతన్యం కోసం తన కలంతో నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధ వారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.తన సాహిత్యం,రచనలు,ఆలోచనల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని కొని యాడారు.ప్రజల హక్కులు,సామాజిక న్యాయం కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి,డీఎస్పీలు ప్రసన్నకుమార్,నరసింహచారి,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు,సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్,ఆర్ఐ ప్రవీణ్‌కుమార్,ఆర్ఎస్ఐలు సాయిరాం,అఖిల్,పోలీసు సంఘం అధ్యక్షుడు రమేష్,కార్యదర్శి కిరణ్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ భాషకు కాళోజీ చిరస్మరణీయం

**గరిడేపల్లి,సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**



తెలంగాణ భాష,యాస,సంస్కృ తి,సంప్రదాయాల పరిరక్షణకు కాళోజీ నారాయణరావు చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జె. ప్రసన్న కుమారి అన్నారు.తెలం గాణ భాషా దినోత్స వాన్ని పురస్కరించుకుని గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో కాళోజీ నారా యణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కాళోజీ జీవిత విశేషాలు,సాహిత్య సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగాలు చేశారు.సామాన్య ప్రజల జీవితా లను,వారి కష్టాలను తన రచన ల్లో ప్రతిబింబించిన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల భాషకు,యాస కు గౌరవం తీసుకు రావడంలో కాళోజీ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థులు కాళోజీ రచనలు, సాహిత్యాన్ని చదివి ఆయన ఆలోచనా విధానాన్ని, సామాజిక స్పృహను అలవరు చుకోవాలని సూచించారు.తెలం గాణ భాషపై ప్రతి ఒక్కరూ గర్వ పడాలని,మన మాతృభాషను భావితరాలకు అందించే బాధ్యత విద్యార్థులు,ఉపాధ్యాయులపై ఉందన్నారు.భాషను కాపాడుకో వడంతో పాటు తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలను కూడా పరిరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు.కాళోజీ నారాయణరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని జె. ప్రసన్న కుమారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా,కె.శివ కృష్ణ, వీరభద్రం,దామల,సతీష్ కుమార్,వెంకటేశ్వర్లు,చిన్న బాలయ్య,అనిల్,శేఖర్,భూలక్ష్మీ నవాబ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాతాళ్ల గూడెం వాసికి డాక్టరేట్ ప్రదానం

**భువనగిరి, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి)**






యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్ల గూడెం గ్రామానికి చెందిన జూకంటి వెంకటయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం పీహెచ్ డి డాక్టరేట్ పట్టాను అందజేసింది. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కుమార్ , చీఫ్ గెస్ట్ గా విచ్చేసిన భారత్ బయోటెక్ హైదరాబాద్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం ఎల్లా చేతుల మీదుగా పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను అందచేశారు. విశ్వవిద్యాలయ సహ ఆచార్యులు డాక్టర్ ఎం రమణ పర్యవేక్షణలో "ఏ రోల్ ఆఫ్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఇన్ గవర్నెన్స్,రూరల్ డెవలప్మెంట్: ఏ కేస్ స్టడీ ఆఫ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం అతనికి పీహెచ్డీ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది . తన పిహెచ్డి పరిశోధనకు సహకరించిన రాజనీతి శాస్త్ర విభాగ ఆచార్యులు సహ ఆచార్యులు మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మల్లె పోయిన రమేష్

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

నల్లగొండ జిల్లా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మల్లె బోయిన రమేష్ యాదవ్ రెండోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నార్కట్ పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన రైతు సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రమేష్ యాదవ్ కు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.



# అర్హులైన్ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

## - గృహనిర్మాణ పథకం ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయాలి

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)**



హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గుట్టవద్ద గత ప్రభుత్వ హాయంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలకు పొజిషన్ ఇచ్చి గృహనిర్మాణ పథకం ద్వారా రూ 5 లక్షల నిధుల కేటాయింపు చేయాలని కోరుతూ తహసిల్దార్ బండా కవిత మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ కమిషనర్ కే సతీష్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎటువంటి జీత భత్యాలు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ విషయమై రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వీధి దీపాల వివరాలు కోరుతూ దరఖాస్తు

- పెన్ పహాడ్ ఎంపీడీఓ కార్యాలయంలో అర్జీ సమర్పణ- దోసపహాడ్ గ్రామానికి సంబంధించిన సమాచారం ఇవ్వాలని వినతి

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో గత కొంతకాలంగా చేపట్టిన వీధి దీపాల ఏర్పాటు, వాటి ఖర్చులకు సంబంధించిన వివరాలను కోరుతూ బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు నమోదైంది.గ్రామానికి చెందిన సద్దల నాగేశ్వర్ అనే దరఖాస్తుదారుడు ఈ అర్జీని సమర్పించారు. గ్రామంలో ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్) బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఇప్పటివరకు వీధి స్తంభాలకు ఏర్పాటు చేసిన కొత్త ఎల్ఈడీ బల్బులు, ఫ్రేముల వివరాలను వీధుల వారీగా తెలియజేయాలని ఆయన కోరారు.అదేవిధంగా,ఈ కొనుగోళ్లకు సంబంధించిన అంచనాలు, టెండర్లు, బిల్లులు, వోచర్ల కాపీలతో పాటు,ఏ నిధుల నుండి ఈ ఖర్చులు చేశారనే సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని దరఖాస్తులో పేర్కొన్నారు. తాను దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నందున, చట్టంలోని సెక్షన్ 7(5) ప్రకారం ఫీజు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ తన తెల్ల రేషన్ కార్డు ప్రతిని దరఖాస్తుకు జతపరిచినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేటి బిక్షం రెడ్డి, మల్లేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..



# విద్యార్థులకు దాతల చేయూత

**పెన్ పహాడ్ , సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థులకు ప్రొజెక్టర్, స్పోర్ట్స్ డ్రెస్‌లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు వాటిని అందజేశారు.పాఠశాలకు అవసరమైన ప్రొజెక్టర్‌ను బొల్లెద్దు నరేందర్, పదమూడు వేల రూపాయల వ్యయంతో అందించారు. విద్యార్థుల స్పోర్ట్స్ డ్రెస్‌ల కోసం రౌత్ ఉపేందర్ రావు రూ.9,000, పేర్ల గణేశ్ రూ.5,500 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి నకిరేకంటి రవి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు.కార్యక్రమంలోకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ బాబు, గ్రామ సర్పంచ్ ఒగ్గు కిరణ్, పంచాయతీ కార్యదర్శి . అఖిల్, ప్రధానోపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు, ఉపా ధ్యాయులు. సరిత,శిగ మహేశ్, దాతలు బొల్లెద్దు నరేందర్,పేర్ల గణేశ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కి ఆటంకంగా మారిన ఉపసర్పంచ్ ల జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలంటూ...!

- కలెక్టర్ కు వినతి చేసిన సర్పంచ్ ల సంఘం





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

గ్రామాల అభివృద్ధికి ఆటకంగా మారిన ఉపసర్పంచ్ లో చెక్ పవర్ రద్దు చేయాలంటూ బుధవారం నల్లగొండ జిల్లా సర్పంచ్ ల సంఘం కన్వీనర్ బెజ్జం సాయి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ని కలిసి వినతి చేశారు. గ్రామపంచాయతీల సజావు నిర్వాహణ గ్రామాల అభివృద్ధి కోసం ఉపసర్పంచ్ లకు కల్పించిన జాయింట్ చెక్ పవర్ ను రద్దుచేసి ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ ఒక్కరికే చెక్ పవర్ అవకాశం కల్పించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ సర్పంచులకు విధులు మరియు నిధులు ఉండేవి సర్పంచ్ ఒక్కరికే చెక్ పవర్ ఉండటంతోపాటు ప్రభుత్వం అందించిన స్టాంపు డ్యూటీ మైనింగ్ మరియు సీనరైజ్ ఫీజుల ద్వారా వచ్చే నిధులు నేరుగా గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ అయ్యే ఈ విధంగా ఉండేవన్నారు.గ్రామ పంచాయతీ ఖాతాలో నేరుగా జమాయిన నిధులతో సర్పంచులు గ్రామ కార్యదర్శి తో కలిసి గ్రామ అవసరా లకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రణాళిక చేసుకొని చేపట్టేవారన్నారు.రోడ్లు డ్రైనేజీలు,తాగునీరు, వీధిదీపాలు,పారిశుధ్యం, వంటి గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల పనులను అందుబాటులో ఉన్న నిధులతోనిర్వహించేవారని,పనులు పూర్తయిన అనంతరం సంబంధిత కాంట్రాక్టర్ కు సర్పంచ్ చెక్ పవర్ ద్వారా చెల్లింపులు కూడా జరిగేవి ఈ విధానం ద్వారాగ్రామపంచాయతీ కార్యకలాపాలుమరియు అభివృద్ధి పనులు సజావుగా కొనసాగాయన్నారు . 2018లోతీసుకువచ్చిన పంచాయతీ రాజ్ చట్టం ద్వారా ఉపసర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ కల్పించారన్నారు. కానీ కొన్ని గ్రామాలలో ఉప సర్పంచ్లు ఇతర పార్టీల నుండి ఎన్నికై, సర్పంచులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనివలన అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందువలన ఆ చట్టాన్ని తొలగించి గ్రామపంచాయతీల అభివృద్ధి కొరకు సర్పంచులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ప్రధాన రామ్ సింగ్ నాయక్, సిద్ధూ నాయక్, చిరంజీవి వివిధ మండలాల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు, గ్రామపంచాయతీల సర్పంచులుపాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు
- 1,69,500/- రూపాయల సీఎం సహాయనిధి చెక్కుల అందజేత
- కష్టకాలంలో తోడుగా..పేదల ఆరోగ్యానికి నమ్మకంగా... సీఎం రిలీఫ్ ఫండ్
- లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**చండూరు, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి):**

బుధవారం నాడు స్థానిక మున్సిపాలిటీ ఆవరణలో 1,69,500/- రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , కౌన్సిలర్లు అందరు కలిసి ఆరుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కృషితో అనేకమంది పేద కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కులు అందుకున్న వారిలో చిలుకూరు శ్రీనివాసులు 39,000 రూపాయలు, భూతరాజు లక్ష్మమ్మ 16000 రూపాయలు, చొప్పరి నరసింహ 40,000 రూపాయలు, గొర్లకొండ పవన్ కుమార్ 26,000 రూపాయలు, ఖమ్మంపాటి శివమని 22,500 రూపాయలు,బొమ్మ కట్టి లక్ష్మి 26,000 రూపాయలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, బుషిపాక వాసు, చేనేత సహకారం సంఘం అధ్యక్షులు పున్న ధర్మేందర్, కో ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్, పన్నాల లింగయ్య, భీమనపల్లి శేఖర్, బొమ్మరబోయిన వెంకటేశం, కన్నెబోయిన నాగరాజు, బెల్లంకొండ శేఖర్, గజ్జల కృష్ణారెడ్డి, కారింగు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యం లో అవగాహన సదస్సు





**పాలకవీడు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా, పాలకీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం ఆడిటోరియం లో పాలకవీడు మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రువ్వ కోటేశ్ డి.సి.ఎల్. సంస్థ పాఠశాల విధ్యార్ధులకు నేరాలు, చట్ట ప్రకారం పడే శిక్షలు, జీవితం లో అభివృద్ధి సాధించాలంటే ఉండవలసిన క్రమ శిక్షణ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి అవగాహన కార్యక్రమం లో వారు విధ్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ మోసాలు, రోడ్లపై డ్రైవింగ్ విషయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యం పై మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ యొక్క చెడు ప్రభావాలు, వాటి నిర్మూలన విషయాలతో పాటు ఆడపిల్లల విషయంలో గౌరవంగా మెలగవలసిన విధానాలను, తీసుకోవలసిన జాగ్రత్తలు, నేరాలకు పాల్పడితే పడే శిక్షల గురించి వాస్తవ సంఘటనలను ఉదాహరిస్తూ విధ్యార్ధులకు అవగాహన సదస్సును నిర్వహించి చదువు, భాధ్యత, మంచి అలవాట్లు, క్రమ శిక్షణ కలిగిన పిల్లలు తమ యొక్క కుటుంబం, దేశఅభివృద్ధికి దోహద పడతారని తెలియచేసారు. ఇట్టి కార్యక్రమం లో సంస్థ యాజమాన్యంవారి తరపున సంస్థ సి. జి. ఎం. ఎస్ . నాగ మల్లేశ్వర రావ్ , చీఫ్ మేనేజర్ ఎల్. బాబూరావ్ , స్కూల్ సెక్రటరీఎన్. తిరుపతి రావ్ , పాఠశాల హెడ్ మాస్టర్ జార్జ్ దేవాసియా లు తదితరులు పాల్గొనగా కార్యక్రమానంతరం విధ్యార్ధులకు డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం తరపున స్నాక్స్ అందచేశారు.

# నీటి శాఖామంత్రి ఇలా కాలో కరెంటు , సాగు నీటి కష్టాలు.

## - పరిమితి లేని విద్యుత్ కోతలు, స్పందించని విద్యుత్ అధికారులు

## - చివరి భూములకు చేరని సాగర్ నీళ్లు, పంటలు ఎండు తుంటే రైతు కంట కన్నీళ్లు

**పాలకవీడు, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి ):**

విద్యుత్ కొరతలతో రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. ఈ మధ్యకాలంలో త్రాగు సాగునీరు సాగర్ జలాశయాల నుండి విడుదల అయినప్పటికీ. ఆ జలాలు కాలువల దగ్గర ఉన్న భూములకు మాత్రమే పరిమితమయ్యాయి. దీనితో సాగర్ ఆయకట్టు చివరి భూములకు నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం మాజీ ఎంపీటీసీ,సిపిఎం మండల కమిటీ సభ్యుడు దొంగల వెంకటయ్య,తన ఆవేదనను వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్ ఇచ్చి రైతులను ఆదుకున్నదని ఇప్పుడున్న ప్రభుత్వం దాన్ని 12 గంటలకు కుదించి ఇప్పుడు కేవలం ఏడు గంటలకి పరిమితం చేసిందని ఆయన అన్నారు. దీనితో పెట్టవలసిన పెట్టుబడులన్నీ పెట్టి రైతు ఆహర్నిశలు కష్టపడి సాగు చేస్తే ఇప్పుడు విద్యుత్ కొరతలతో పొలాలు ఎండిపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సాక్షాత్తు మంత్రిగారి నియోజకవర్గంలోనే విద్యుత్ కొరతలు విపరీతంగా ఉన్నాయని లో వోల్టేజ్ వలన మోటర్లు కాలిపోతున్నాయని ఆయన వాపోయారు.గతాన్ని గుర్తు చేస్తూ సిపిఎం పార్టీ నుండి గతంలో మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా జూలకంటి రంగారెడ్డి ఉన్నప్పుడు సాగర్ నీటిమట్టం 480 అడుగులు ఉన్నప్పుటికి సాగునీరుని వదిలారని ఇప్పుడు 530 పైచిలుకు ఉన్న సాగుకు నీరు వదలక పోవడం దురదృష్టకరం అన్నారు. రైతులు పంటలు పండిస్తేనే సన్న రకం బియ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని.పొలాలు ఎండిపోతే అది ఎలా సాధ్యమవుతుంది ఖరీఫ్ సీజన్లో ఖమ్మం జిల్లా పాలేరు చెరువుకి రెండుసార్లు నీళ్లు తీసుకుపోయారు.భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్



నియోజకవర్గంలో పంట పొలాలు ఎండిపోతున్నప్పటికీ ఆలోచన చేయకపోవడం శోచనీయమని అన్నారు.ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని దుర్శించర్ల, పాలకీడు మండలంలోని సబ్ స్టేషన్ల నుండి వచ్చే లో వోల్టేజ్ విద్యుత్తు తొ రైతులు చాలా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన తెలియజేశారు. రైతు పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి రాష్ట్ర, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్ రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు

# స్కాలర్‌షిప్ లబ్ధి కోసమే విద్యార్థులకు ఉచిత ఖాతాలు

## - ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్

**పెన్ పహాడ్, సెప్టబర్ 9 (ప్రజ జ్యోతి):**

మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్టేట్ బ్యాంకు ఆఫ్ఇండియా చీదేళ్ల బ్రాంచ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక కార్యక్మం నిర్వ జరిగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పాఠశాల విద్యార్థులకు అక్కడికక్కడే నూతన బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా శాఖ అందించే స్కాలర్‌షిప్ (విద్యార్థి వేతనాలు) ఎటువంటి ఆటంకం లేకుండా నేరుగా విద్యార్థుల అకౌంట్లలో జమ కావడానికే ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్‌బీఐ అందిస్తున్న ఈ ఉచిత జీరో బ్యాలెన్స్ ఖాతాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రత్యేక క్యాంప్ ద్వారా పెద్ద సంఖ్యలో విద్యార్థులు నూతన ఖాతాలను పొందారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ వీరు, క్యాషియర్ నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వినాయక మండపాలకు తప్పనిసరి

## - నార్కట్ పల్లి సీఐ. సిరికొండ సురేష్

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని నార్కట్ పల్లి సీఐ. సిరికొండ సురేష్ తెలిపారు. బుధవారం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గణేష్ మండపాలను ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీలు, భక్తులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. రోడ్లపై మండపాల ఏర్పాటు చేయవద్దని, వాహనాల రాకపోకలకు, అంతరాయం కలుగుతుందని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, అత్యవసర సేవల వాహనాలకు కూడా ఆటగా కలుగుతుందన్నారు. సమాచారం తెలపడం వల్ల మండపాల వద్ద భద్రతా చర్యలు పోలీసులు పర్యవేక్షిస్తారని తెలిపారు. అవసరమైన చోట పగలు, రాత్రి పోలీస్ బీటు, పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పోలీసుల వద్ద వివరాలు నమోదు చేయడం ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక నెంబర్ కేటాయిస్తామని, నిమజ్జనం సమయంలో ఏ రోజు, ఏ మార్గంలో వెళ్లాలనే విషయాలపై పోలీసుల నుంచి అవసరమైన సూచనలు మార్గదర్శకాలు అందజేస్తామన్నారు. ఓటిబితో లాగించేసి ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సింగిల్ విండో విధానంలో పోలీస్, విద్యుత్, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై. పందిరి విష్ణు, ఏఎస్ఐ ఆంజనేయులు, శ్రీను, తిరుమల్, ఏఎస్ఐ యాదగిరి, గిరి, సత్యనారాయణ, పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లకు డీఎస్పీ కె. శివరాం రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్...

## - శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..

## - వినాయక నవరాత్రుల నేపథ్యంలో 150 మంది రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్..

## - శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక నిఘా..







**నల్గొండ సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి):**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నల్గొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి హెచ్చరించారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో బుధవారం నల్గొండ సబ్‌డివిజన్ పరిధిలోని 150 మంది రౌడీ షీటర్లకు సబ్‌డివిజన్ పోలీస్ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని విడిచిపెట్టి సాధారణ పౌరులుగా ప్రశాంతంగా జీవించాలని డీఎస్పీ సూచించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా గొడవలు, అల్లర్లు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే పీడీ యాక్ట్‌తో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సబ్‌డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 125 మంది రౌడీ షీటర్లపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రౌడీ షీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, నేరాలకు దూరంగా ఉంటూ కుటుంబాలతో గౌరవప్రదమైన జీవితం గడపాలని డీఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ఎస్సై లు సైదాబాబు, శివప్రసాద్, ముత్తయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏజిఐ గ్లాస్ కంపెనీ ప్రత్యేక కృషి

## ఏజిఐ గ్లాస్ కంపెనీ సిఎండి సుమితా సోనాలి

**వలిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):**

గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏజిఐ గ్లాస్ కంపెనీ ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఏజిఐ గ్లాస్ కంపెనీ సీఎండీ సుమితా సోనాలి అన్నారు. బుధవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో ఏజిఐ గ్లాస్ కంపెనీ తుక్కాపురం, భువనగిరి మండలం వారు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో పాటు ప్రజలకు త్రాగడానికి స్వచ్ఛమైన తాగు నీటిని అందించడానికి ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ను అవసరమైన గ్రామాలకు అందిస్తున్నామని, రైతుల సంక్షేమం ఉచితంగా కూరగాయలు, విత్తనాలు, డ్రిప్, మల్చింగ్ పేపర్స్ ను అందిస్తున్నామని, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఏజీఐ గ్లాస్ కంపెనీ వారు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని, గ్రామంలో ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ఏర్పాటుతో పాటు వైద్య సౌకర్యం కోసం భవనం నిర్మాణానికి సహకరించాలని ఏజిఐ గ్లాస్ కంపెనీ సీఎండీ సుమితా సోనాలి కి వినతి పత్రం అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 120 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు నీల్ క్యాప్స్, బెల్టులు వృద్ధులకు ఊత కర్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఐ గ్లాస్ కంపెనీ జిఎం చైతన్య, ప్రతినిధులు గోవింద్ సింగ్, క్రాంతి, ఉపసర్పంచ్ ఈరపాక సుధాకర్, దేగల పాండరి, దొడ్డి బిక్షపతి, జక్క రాజేందర్ రెడ్డి, నిమ్మారెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి, ఎడమ నరసింహారెడ్డి, ఏజిఐ గ్లాస్ కంపెనీ, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# లక్ష్యమే గమ్యం.. పట్టుదలే ఆయుధం!

## - ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని విజయ శిఖరాలను అధిరోహించాలి

## - సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఘనంగా స్వాగత కార్యక్రమం

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బుధవారం ఘనంగా స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు పట్టుదలతో నిరంతరం కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్ ఉన్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు.అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీతతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీవాసుల త్రాగునీటి సమస్య తీర్చిన ప్రజా నాయకుడు. రామాచారి..!!

**మోతె సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

మోతె పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో ఎస్సీ కాలనీ లో గత 15 సంవత్సరాలుగా త్రాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నటువంటి ఎస్సీ కాలనీవాసుల త్రాగునీటి సమస్యను కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో మంచినీటి సౌకర్యం కల్పించిన తుమ్మగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు వినండి రామాచారికి కృతజ్ఞతలు తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి బోరు మోటర్ వేయించి పైప్ లైన్ కాంక్షన్ చేయించారు. వారి విశాల హృదయానికి కాలనీవాసులు జీవితాంతం రుణపడి ఉంటామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉబ్బపల్లి ఈదయ్య, వినండి వీరభద్రం, నల్లు మధుసూదన్ రెడ్డి, మాదగాని సత్యం, మాదాసు సైదులు, దుంపటి వెంకన్న,దుంపటి మల్సూర్, బపల్లి వెంకటేశ్వర్లు, చిలకబాబు, మధుసూదన్,ఉబ్బపల్లి వెంకన్న, ఉబ్బపల్లి మధుసూదన్, హుస్సేన్, నర్సయ్య , పడిశాల వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక....

## - అధ్యక్షుడు గా గట్టిగుండ్ల రాము...

**మోతె సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)**

మోతె మండల నూతన ప్రెస్ క్లబ్ ను బుధవారం మండల మీడియా కార్యాలయం లో అధ్యక్షుడిగా ప్రజాదర్బార్ విలేకరి అయిన గట్టిగుండ్ల రాము ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు, కోశాధికారిగా గురిజాల వెంకన్న , ప్రధాన కార్యదర్శిగా మాలోత్ కోటి,గౌరవ సలహాదారులుగా ఏర్పుల సాయికృష్ణ , సహాయ కార్యదర్శిగా దార మల్ల ఎలిషా, ప్రచార కార్యదర్శిగా చిలక చిరంజీవి కమిటీ సభ్యులుగా కొండ ఉదయ్ , యాతాకుల మధుసూదన్, వేముల రమేష్ ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం నూతన అధ్యక్షుడు రాము మాట్లాడుతూ.. జర్నలిస్టు సంక్షేమం కోసం జర్నలిస్టుల హక్కుల కోసం జర్నలిస్టుల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ప్రెస్ క్లబ్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.




# శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయి

## ఎంపీడీవో జలంధర్ రెడ్డి



**వలిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):**

క్రీడలు శారీరక మానసిక వికాసానికి దుహదపడతాయని ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్





ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్-14, అండర్-17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ మండల స్థాయి విద్యార్థుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడోత్సవాలను ప్రారంభించి, మాట్లాడుతూ విద్యార్థుల చదువుతో పాటుగా క్రీడల్లో పాల్గొని రాణించాలని, పట్టుదలతో కృషి చేస్తే క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించి మంచి పేరు తీసుకోవాలని, క్రీడలతో పోటీ తత్వం క్రమశిక్షణ అలవాడతాయని, క్రీడాకారులు మండల స్థాయిలో రాణిచ్చి జిల్లా స్థాయిలో జట్టులో చోటు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను అవమానిస్తే తగిన మూల్యం తప్పదు

## - బీఆర్ఎస్ నేతల తీరుపై మాల మహానాడు

## జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి ఆగ్రహం

**వలిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):**



దళితుల ఓట్లతో పదేళ్లు అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు అదే దళితులు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే అవమానించేలా వ్యవహరించడం వారి దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనమని మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దళిత, గిరిజనులు ఎన్నో త్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నేతలు అదే దళిత సమాజాన్ని చిన్నచూపు చూడటం సిగ్గుచేటని విమర్శించారు. దళితులు తమకు వ్యతిరేకంగా నినాదాలు చేశారనే కారణంతో అవమానించేలా వ్యవహరించడం, వారు రోడ్డుపైకి వచ్చారనే కారణంతో పసుపు నీళ్లు చల్లడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు, మానవత్వానికి, సామాజిక సమానత్వానికి విరుద్ధమన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదని యాదగిరి హెచ్చరించారు. "అధికారంలోకి రావడానికి దళితుల ఓట్లు కావాలి కానీ దళితులు తమ హక్కుల కోసం ప్రశ్నిస్తే అంటరానివారిలా చూస్తారా?" అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులను గౌరవించకుండా, వారి ఆత్మగౌరవాన్ని అవమానిస్తూ తిరిగి అధికారంలోకి రావాలని కలలు కనడం బీఆర్ఎస్ నాయకుల భ్రమ మాత్రమేనన్నారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు కాలం చెల్లిందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లోని దళిత నాయకులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. "మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఎవరి కింద పనిచేస్తున్నాం? మన సమాజాన్ని అవమానించే నాయకత్వంతో ఇంకా ఎందుకు కొనసాగాలి?" అని ప్రశ్నించారు.ఇది రాచరిక వ్యవస్థ కాదని ప్రజాస్వామ్య భారతదేశమని గుర్తుచేశారు. దళిత సమాజాన్ని తక్కువగా అంచనా వేయడం ఏ రాజకీయ పార్టీకి మంచిది కాదని హెచ్చరించారు. దళితుల ఐక్యతను తక్కువగా అంచనా వేస్తే రాజకీయంగా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని యాదగిరి స్పష్టం చేశారు.

# కాళోజీకి ఘన నివాళులు

**చింతలపాలెం, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి) :**




తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన గొప్ప ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని దొండపాడు ఎస్సీ కాలనీ లోని ఎంపిపిఎస్ పాఠశాలలో బుధవారం కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆనాటి నిజాం పాలనను, సమాజంలోని అన్యాయాలను తన కలం ద్వారా ధైర్యంగా ఎదిరించిన కాళోజీ నారాయణరావు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. నేటి తరం పిల్లలు కాళోజీని ఆదర్శంగా తీసుకుని సమాజం, తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు రాజేష్, సుమయామిని, సుజాత, భవిత సెంటర్ సిబ్బంది నరసింహారావు, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజల గోడు గాలికి.. సభలో బూతుల జోరా!

## – కాంగ్రెస్‌బీఆర్ఎస్ తిట్ల రాజకీయాలు మానాలి

## – ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి: కేసగాని భద్రయ్య

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:**



ప్రజా సమస్యలను పక్కనపెట్టి అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం దూషించుకోవడం సరికాదని సీపీఎం మండల కమిటీ సభ్యులు కేసగాని భద్రయ్య అన్నారు. ప్రజల సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాల్సిన శాసనసభలో వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే డైవర్షన్ రాజకీయాలకు స్వస్తి పలికి, అధికారప్రతిపక్ష పార్టీలు ప్రజల జీవన సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, కూలీలు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న హామీలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై అసెంబ్లీలో చర్చ జరగాలని కోరారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భద్రయ్య డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధానాలపై అధికార పక్షం స్పష్టత ఇవ్వాలని, ప్రతిపక్షాలు కూడా నిర్మాణాత్మకంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. ప్రజా సమస్యలను చర్చించే వేదికగా అసెంబ్లీని ఉపయోగించుకోవాల్సిన సమయంలో తిట్ల రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమన్నారు.అసెంబ్లీలో కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజల పక్షాన నిలబడి సమస్యలను బలంగా వినిపించే వామపక్ష గొంతుక అవసరమని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, వ్యక్తిగత విమర్శలు, పరస్పర దూషణలకు స్వస్తి పలకాలని కేసగాని భద్రయ్య కోరారు.

# శాంతి, సామరస్య వాతావరణం లో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి..!

## - డీజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు

## -నిబంధనలు కచ్చితంగా పాటించాలి

## - శాంతి కమిటీ మీటింగ్ లో డీఎస్పీ రవి





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

వినాయక చవితి ఉత్సవాలను సామరస్య వాతావరణం లో శాంతియుతంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పి జి. రవి కోరారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో మరియు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవాల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, శాంతి భద్రతల పరిరక్షణకు సంబంధించిన అంశాలు, పాటించాల్సిన నిబంధనలపై పూర్తిగా వివరించారు. విగ్రహాల ప్రతిష్టాపన, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలను ప్రభుత్వ నిబంధనలు, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు ముందుగా సంబంధిత అనుమతులు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డిజేలకు అనుమతి లేదని, మైక్ లౌడ్ స్పీకర్ల వినియోగంలో నిర్దేశిత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అన్నారు. ఇతర మతాల పండుగలు, ప్రార్థన స్థలాలు, మతపరమైన కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పరస్పరం గౌరవం సంయమనం పాటిస్తూ స్నేహపూర్వక వాతావరణం లో పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ముఖాలను తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయొద్దని, ఏదైనా అనుమానాస్పద సమాచారం, లేదా సమస్య తలెత్తిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, వినాయక చవితి కమిటీ సభ్యులు, పలు సంఘాల నాయకులు, సిఐలు ఎం. నాగభూషణరావు, జె సోమ నరసయ్య, పి నాగ దుర్గాప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరి అభి రామ్ పుట్టినరోజున అన్నదానం

**నార్కట్ పల్లి , సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి లోప్రతిరోజు 100 మంది నిరుపేదలకు అన్నంపెట్టే దయామయుడు, స్వర్గస్థులు గుంటూరి అభిరామ్ పుట్టినరోజు సందర్భంగా 100 మందికి నిరుపేదలకు, నిస్సయులకు, బాట సారులకు, మనం స్వచ్ఛంద సంస్థలో 635 రోజున వారి ప్రాణ స్నేహితులు అన్నదానం జరిపించారు. ఇటీవల నవంబర్ 30 తేదిన రోడ్డు ప్రమాదంలో మరణించిన తాను, ఎల్లప్పుడూ మాతోనే ఉంటాడు అని, వారి కుటుంబనికి ఎల్లవేళలా తోడుగా ఉంటాం అని స్నేహితులు తెలిపారు. వారి తండ్రి గుంటూరి ఈశ్వర్ రావ్ మాట్లాడుతూ... మామధ్య మా కొడుకు లేకపోయినా వారి స్నేహితులు మమ్మల్ని ప్రేమగా చూసుకుటున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బైరోజు గణేష్,కంచోజు యశ్వంత్, మన్నెబోయిన నగేష్,జక్కంపూడి భార్గవ్ తేజ,ముంత జశ్వంత్,మొహమ్మద్ తౌసిఫ్,వెంపాటి సత్య సాయి,సరిపెల్లి మనోజ్,సిగ వినయ్,దుబ్బాక అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పింఛన్లపై అధికారులకు మార్గదర్శకాలు

**వలిగొండ, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):**

చేయూత పింఛన్ల అమలు, లబ్ధిదారుల వివరాల పరిశీలన, ధృవీకరణ ప్రక్రియపై అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి మార్గదర్శకాలు అందించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. జలంధర్ రెడ్డితో పాటు మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేయూత పింఛన్ల ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ ప్రయోజనం సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని, లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేస్తామని గ్రామ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.





# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి..

- మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనవద్దు...డీఎస్పీ హెచ్చరిక.
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...- ట్రాఫిక్ నియంత్రణతో పాటు నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు..
- పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి..
- శాంతి సంఘ సభ్యుల సమావేశంలో.. డీఎస్పీ కె. శివరాం రెడ్డి.

**నల్లగొండ టౌన్ సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి):**






రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రజలు, శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి కోరారు. ఉత్సవాల నిర్వహణ, శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మండపాల భద్రతపై శాంతి సంఘ సభ్యులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు..ప్రతి గణేష్ మండపాన్ని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపుల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, యువత అత్యుత్సాహంతో ఇతరులకు ఇబ్బందులు కలిగించడం వంటివి సహించబోమన్నారు.సోషల్ మీడియాలో వదంతులు, ఫేక్ న్యూస్, రెచ్చగొట్టే పోస్టులు, అభ్యంతరకర కంటెంట్‌ను ప్రచారం చేయవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బారికేడింగ్, పార్కింగ్, అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు చేపడతామని తెలిపారు. డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల విషయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే నినాదాలు, వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరి సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వినాయక ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకుందామని డీఎస్పీ శివరాం రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, ఆర్డీఓ అశోక్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, శాంతి సంఘ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్ అధికారులు, వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపదలో కళాకారుడికి ఆర్టిస్టుల చేయూత

- అనారోగ్యంతో బాధపడుతున్న అర్జున్‌కు రూ.5 వేల ఆర్థిక సాయం
- ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిగుంట్ల గోవర్ధన్ గౌడ్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

ఏపూరి గ్రామానికి చెందిన ఆర్టిస్ట్ అర్జున్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడిగుంట్ల గోవర్ధన్ గౌడ్ మానవతా దృక్పథంతో స్పందించారు.సీనియర్ కళాకారులు,అసోసియేషన్ సభ్యుల సహకారంతో అర్జున్‌కు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గుడిగుంట్ల గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కళాకారుల కుటుంబాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం తమ బాధ్యత అన్నారు.అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కళాకారులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.భవిష్యత్‌లోనూ ఆపదలో ఉన్న కళాకారులు,వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్టిస్ట్ అసోసియేషన్ ముందుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు ఆర్ట్స్ సీనియర్ కళాకారులు,అసోసియేషన్ సభ్యులు శ్రీను,తరుణ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# నిజాం నిరంకుశ పాలనపై కలమెత్తిన ప్రజాకవి కాళోజి

## సామాజిక, రాజకీయ చైతన్యానికి ఆయన రచనలు స్ఫూర్తి

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రజా జ్యోతి:**




నిజాం, రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కలమెత్తి ప్రజల్లో చైతన్యం రగిలించిన మహోన్నత ప్రజాకవి కాళోజి నారాయణరావు అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం నడిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దున్నా శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాళోజి తన కలం ద్వారా రాజకీయ, సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు తెలంగాణ తొలి దశ ఉద్యమంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజల హక్కుల కోసం నిరంతరం తన రచనల ద్వారా పోరాడిన కాళోజి ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపాధ్యాయులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, నవీన్, అంగన్‌వాడీ టీచర్ కవిత, ఏఎన్ఎం సుజాత, ఆశ కార్యకర్తలు సునీత, శ్రీలక్ష్మి, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ వంశీతో పాటు గ్రామస్తులు లతీఫ్ బాబు, ప్రసాద్, మాధవరావు, శ్రీను, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్టుల ఇంటర్వ్యూలకు అర్హులైన అభ్యర్థుల ఎంపిక పూర్తి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,( ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్నా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులకు మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం ఆర్డిఓ ఎస్.రమణారెడ్డి అధ్యక్షతన ఇంటర్వ్యూలు నిర్వహించారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో టీచర్ పోస్టులు 16 ఖాళీ ఉండగా వందల దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించిన అనంతరం 81 దరఖాస్తు దారులు అర్హులుగా నిర్ధారించారు. అదేవిధంగా హెల్పర్ గా 29 పోస్టులకు భారీగా దరఖాస్తులు రాగా పరిశీలన అనంతరం ఇంటర్వ్యూకు అర్హులైన అభ్యర్థులు 92 మందిని ఎంపిక చేశారు . అభ్యర్థులు ధృవీకరణ పత్రాలను ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కె.నాగమణి, సిహెచ్ పద్మ, నజీమాబేగం మొహమ్మద్, శాంతి, బ్లాక్ కో ఆర్డినేటర్ కె.కవిత, సీనియర్ అసిస్టెంట్ రాములు పరిశీలించి ఇంటర్వ్యూలకు పంపారు. ఇంటర్వ్యూలు ఆర్డిఓ రమణారెడ్డితో పాటు సీడీపీఓ ఎం. వేణుగోపాల్ రావు, డిఎఓ శ్రీనివాస్ శర్మ తదితరులు నిర్వహించారు.

# దళిత ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించం

- కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామిదళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దళిత శాసనసభ స్పీకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ పట్టణ ఎమ్మార్పీఎస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బుధవారం దిష్టిబొమ్మ దహనం





చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి మాట్లాడుతూ దళిత శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి పట్ల గౌరవం లేకుండా మాట్లాడటం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ దేవరాయకుమార్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పోతగల శ్రీనివాస్, జగత్‌పల్లి సర్పంచ్ ఇట్టమూని మహేష్, కుక్క స్వామి, కుక్క కుమార్, జినకల జైసూర్య, చేరాల మహేంద్ర, కుక్క వంశీ, కుక్క శ్రీకాంత్, కొమ్ము సందీప్, భాను, ధనిమోని శివ, దాతు బబ్లూ, చేరాల భాను తదితరులు పాల్గొన్నారు.

# భూమి పంచాయితీ రక్తపాతమైంది.. గొడ్డలితో దాడి, రైతు మృతి

- గొర్రెల మేపకం విషయంలో తలెత్తిన వివాదం.. ఆవేశంలో తలపై గొడ్డలితో దాడి
- నిందితులు తల్లి, కుమారుడి అరెస్ట్.. గ్రామంలో పోలీస్ పికెటింగ్

**నాగారం, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** భూమి పంపకాల విషయంలో కొనసాగుతున్న వివాదం చివరకు ఓ రైతు ప్రాణాలను బలిగొంది. సొంత బంధువుల మధ్య భూమి విషయంలో తలెత్తిన గొడవ తీవ్రరూపం దాల్చడంతో గొడ్డలితో దాడి చేయగా ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన భయ్యా యాకస్వామి (40), తండ్రి బిక్షం, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. యాకస్వామి, అతని అన్నదమ్ముల కొడుకు భయ్యా నవీన్ కుటుంబాల మధ్య గత కొన్ని రోజులుగా భూమి పంపకాల విషయంలో వివాదం కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం సుమారు 5.40 గంటల సమయంలో గ్రామ శివారులోని పొలం వద్ద యాకస్వామి, నవీన్, నవీన్ తల్లి ధనమ్మ ఉన్నారు. వివాదంలో ఉన్న భూమిలో ఇరువురి గొర్రెలను మేపుతుండగా.. "ఈ భూమి మాదంటే...మాది" అంటూ మాటామాటా పెరిగి యాకస్వామి, నవీన్ మధ్య గొడవ జరిగింది. ఈ సమయంలో యాకస్వామి, ధనమ్మను దూషించడంతో ఆగ్రహానికి గురైన నవీన్ తన వద్ద ఉన్న గొడ్డలితో యాకస్వామి తలపై బలంగా దాడి చేసినట్లు సమాచారం. దీంతో యాకస్వామికి తీవ్ర గాయమైంది. ఘటన అనంతరం నవీన్, ధనమ్మ అక్కడి నుంచి వెళ్లిపోయారు.సమీపంలోపశువులను మేపుతున్న గ్రామానికి చెందిన లింగయ్య, సైదులు గాయపడిన



యాకస్వామిని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సాయంత్రం సుమారు 6.10 గంటలకు యాకస్వామి మృతి చెందాడు.మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నాగారం పోలీసులు నిందితులు భయ్యా నవీన్, అతని తల్లి భయ్యా ధనమ్మను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.ఘటన నేపథ్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించడమే ప్రధాన లక్ష్యం

- జిల్లా అదనపు కలెక్టర్ బి హరిసింగ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 9,(ప్రజా జ్యోతి):** అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ బి హరి సింగ్ స్పష్టం చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై అదనపు కలెక్టర్ బి హరిసింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఎస్ఐఆర్ ప్రక్రియలో నియోజకవర్గంలో మొత్తం 50 వేల ఓట్లకు పైగా వివరాలు సరిగా లేకపోవడంతో నోటీసులు అందించడం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న వారు ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన 13 రకాల పత్రాల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును సరి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 5 వరకు ఓటు హక్కును సరి చేసుకోవాలని నవంబర్ 9న తుది ఓటరు జాబితా ముసాయిదా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దయానందం వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## కరెంట్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి విద్యుత్ శాఖ డీఈని కలిసిన గ్రామ పాలకవర్గం

**చివ్వెంల సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** చివ్వెంల మండల పరిధిలోని చందుపట్ల (బి) గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గాయం ఉదయశ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు బుధవారం విద్యుత్ శాఖ డీఈని కలిశారు.గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు, రైతులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డీఈ దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ అంతరాయాలకు గల కారణాలను పరిశీలించి, తరచూ కరెంట్ కోతలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సరఫరా మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొడుపుల హరికృష్ణ,ఐదో వార్డు సభ్యుడు అనంతుల సైదులు,గుయ్యని లక్ష్మణ్,కొండేటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పతకాల వేటకు తొలి అడుగు.. సెలెక్షన్స్ విజయవంతం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి మండల స్థాయి ఎస్జీఎఫ్2026 బాలుర క్రీడా సెలెక్షన్స్ బుధవారం జడ్పీహెచ్స్ బాయ్స్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. మండల విద్యాధికారిపి. ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎస్జీఎఫ్ సెక్రటరీ టి. ఉపేందర్ ఆధ్వర్యంలో ఎంపికలు జరిగాయి. కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీదేవితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంయమనం తో ప్రశాంత వాతావరణం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి...!

### - అఖిలపక్ష మీటింగ్ లో ఆర్డీవో రమణారెడ్డి

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

వినాయక నవరాత్రి ఉత్సవాలు సంయమనం,ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మిర్యాలగూడ ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన అఖిల పక్షం, గణేష్ మండపాల నిర్వాహకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవరాత్రులు నిర్వహించే వారు ఆయా మండలాల పట్టణాల అధికారులకు నిమజ్జనం కార్యక్రమం వివరాలు అందజేయాలని కోరారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ లో వాడపల్లి వద్ద కృష్ణనదిలో, అదేవిధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ప్రస్తుతం నీటి ప్రవాహం ఉన్నందున అక్కడ సాధ్యమయ్యే అవకాశాలున్నాయన్నారు. ఆయా ప్రదేశాలలో నిమజ్జనంకై ఆర్ అండ్ బి అధికారులకు బారికేడ్ల ఏర్పాటు, విద్యుద్దీకరణకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టాలనిఆదేశించారు. అదేవిధంగా పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేయాలని ఆయన



కోరారు. నిమజ్జన సమయంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్డిఓ తెలిపారు.సమావేశంలో పాల్గొన్న నిర్వాహకులు ఈ నెల 14 నుండి గణేష్ నవరాత్రులు నిర్వహించే వారు విద్యుత్ శాఖ నుండి విద్యుత్ అనుమతి, పోలీసుల అనుమతి తీసుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాశయకులు చిలుకూరి బాలకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు చిలుకూరి శ్యాం, రేపాల పురుషోత్తంరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**నడిగూడెం, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు ప్రజా చైతన్యానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు శ్రీధర్, నాగరాజుతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## పంటల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలి..
- మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్...
- రైతు సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు

**మునగాల సెప్టెంబర్09 (ప్రజాజ్యోతి):**

పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మునగాల మండల వ్యాప్తంగా పూత పిందె దశలో ఉన్న పత్తి వర్షాలు లేక పూర్తిగా ఎండిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. వ్యవసాయ ఆధారిత పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. అదేవిధంగా మునగాల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ను రద్దుచేసి సొసైటీల ద్వారా ఎరువులను రైతులకు అందించాలని డిమాండ్




చేశారు. త్రాగునీటి కోసం విడుదల చేసిన చెరువులు కుంటలు నింపితే వాటిని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు స్టాలిన్, రామకృష్ణారెడ్డి,మండవ వెంకటాద్రి,డివైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు సంక్షేమమే ప్రాధాన్యం

### - మార్కెట్ మౌలిక వసతుల బలోపేతమే లక్ష్యం - వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అధ్యక్షతన బుధవారం పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గత సమావేశంలో తీసుకున్న తీర్మానాలను సమీక్షించడంతో పాటు 2026 జూన్,జూలై,ఆగస్టు నెలలకు సంబంధించిన ఆదాయ,వ్యయాలను పరిశీలించి ఆమోదించే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను ఆధునిక సౌకర్యాలతో మరింత అభివృద్ధి చేసి రైతులకు మెరుగైన సేవలు అందించడమే పాలకవర్గం ప్రధాన లక్ష్యమన్నారు.రైతుల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మార్కెట్‌లో అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్‌లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మార్కెట్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు సమష్టిగా చేపడతామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మార్కెట్ కార్యదర్శి ఎండి ఫసియోదీన్ ముక్రం,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

- శాస్త్రోక్తంగా హోమాలు, ప్రత్యేక పూజలు
- దేవలమ్మ నాగారం లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ
- పోటెత్తిన భక్తజనం.. మహా అన్నసంతర్పణ
- ఆలయ నిర్మాణ దాత దంపతులు,ప్రజాప్రతినిధులకు ఘన సత్కారం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)**

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. అమ్మవారి ప్రతిష్ఠాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుని పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే అర్చకులు శ్రీనివాస్ శర్మ, నితీష్ శర్మ, భోగ మాధవులు, హరి, సంతోష్‌ల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ హోమాలు, యంత్ర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి తదితర వైదిక క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.







ఆలయ నిర్మాణ, విగ్రహ దాతలైన వరకాంతం జంగారెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకను తిలకించేందుకు దేవలమ్మ నాగారంతో పాటు పరిసర గ్రామాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు సంయుక్తంగా విస్తృత ఏర్పాట్లు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణ దాతలైన వరకాంతం జంగారెడ్డి దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అలాగే స్థానిక సర్పంచ్ సురుగు గౌరి, వార్డు మెంబర్ పాక రాము, మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్, బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి, కొండ విజయ్ కుమార్‌లతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రముఖులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇళ్ల మధ్యలో పెద్దలైను... బిక్కుబిక్కు మంటున్న కాలనీవాసులు

- తరుచుగా ప్రమాదాలు, హై వోల్టేజ్ తో కాలిపోతున్న విద్యుత్ పరికరాలు
- అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోని వైనం



**దామరచర్ల, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి):**

కాలనీ మధ్యనుండే 33 కెవి లైన్ విద్యుత్ తీగలు వెళ్తుండటంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని,విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయంటూ దామరచర్ల మండల కేంద్రంలోని ఎర్రనాము కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ మధ్య నుండి వెళ్లే విద్యుత్ తీగలు కిందికి జారిపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, బుధవారం గ్రామానికి చెందిన రైతు ఒకరు పశుగ్రాసం కోసం వరిగడ్డిని తరలిస్తుండగా, తీగలకు తగలడంతో మంటలు అంటుకొని గడ్డి కాలిపోయిందని, గమనించిన డ్రైవర్ నిర్మానుష్య ప్రదేశమునకు తీసుకెళ్లి కాలనీవాసుల సహాయంతో అక్కడ గడ్డిని పల్టీ కొట్టించడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయినట్లు అయిందని కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే వాతావరణ మార్పుల సమయంలో హై వోల్టేజితో కాలనీలో అనేకమంది ఇళ్లలో విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమైపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో మార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యారని వాపోయారు. ఒక పర్యాయం అధికారులను నిలదీయగా వచ్చి పరిశీలించి, తీగలు మారుస్తామని చెప్పి వెళ్లి నెలలు గడుస్తున్న పరిస్థితుల్లో మార్పు లేదని అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే బడ్జెట్ లేదని సమాధానం చెబుతున్నారని ఈ పరిస్థితుల్లో తమ గోడును ఉన్నతాధికారులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



# పెండింగ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

## - ఆర్అండ్ఆర్ ప్రక్రియను సైతం త్వరితగతిన పూర్తి చేయాలి

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం, పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లాలో కొనసాగుతున్న భూసేకరణ పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎండోమెంట్, పంచాయతీరాజ్ తదితర శాఖల పరిధిలో కొనసాగుతున్న భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనుల పురోగతిని సమీక్షించారు.ప్రభుత్వ ఉత్తర్వులు,నిబంధనల ప్రకారం పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.భూసేకరణకు సంబంధించిన ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డీఆర్‌ఓ ప్రేమ్‌రాజ్,ఆర్అండ్‌బీ ఈఈ సీతారామయ్య, ఎండోమెంట్ ఏడీ (నల్గొండ), పంచాయతీరాజ్ ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, సంబంధిత తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## - ప్రతి జిల్లాకు నోడల్ అధికారి మూడేళ్ల ప్రణాళిక సిద్ధం చేయాలి

## - రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ.వాణి ప్రసాద్







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**

ప్రతి జిల్లాలోని పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి, అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ.వాణి ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం పర్యాటక అభివృద్ధి,జ్ఞాన భారతం మిషన్‌పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.సూర్యాపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల సమన్వయానికి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని, మూడేళ్ల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని వాణి ప్రసాద్ సూచించారు. సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించాలని తెలిపారు.రాష్ట్రంలో గుర్తించిన 142 వీకెండ్ గేట్‌వే ప్రాంతాల్లో మౌలిక వసతులు, సందర్శకుల సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు.పీపీపీ విధానంలో అనువైన పర్యాటక ప్రాజెక్టులను గుర్తించి ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలని, ప్రభుత్వ భూములను గుర్తించి ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.సీఎస్ఆర్ నిధులు, ప్రభుత్వ పథకాల ద్వారా కూడా వనరులను సమీకరించాలని తెలిపారు.జ్ఞాన భారతం మిషన్‌లో భాగంగా జిల్లాల్లోని ప్రాచీన గ్రంథాలు, శాసనాలు, మాన్యుస్క్రిప్టులను గుర్తించి సంరక్షించడంతో పాటు డిజిటలైజ్ చేయాలని సూచించారు.ఇందుకోసం జిల్లా స్థాయిలో సర్వే నిర్వహించాలని, అదనపు కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్,డీఆర్‌ఓ ప్రేమ్‌రాజ్,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ,అనూష, పర్యాటక శాఖ అధికారి వెంకట్ రెడ్డి, జీఎం ఇండస్ట్రీస్ భారతి, టూరిజం ఏఈ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో బుధవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సభ్యత్వం నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ, దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య, ఉపాధి,ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌లు,హాస్టల్ సౌకర్యాలు,మౌలిక వసతుల వంటి సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం,పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడడం, విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలను వ్యతిరేకించడం ఎస్ఎఫ్ఐ ప్రధాన లక్ష్యమని వివరించారు.విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని,తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడే స్ఫూర్తిని అలవరచుకోవాలని అన్నారు.కళాశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.అనంతరం శ్రీ చైతన్య విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ సభ్యత్వాలను అందజేసి,కొత్త సభ్యులను సంఘంలోకి ఆహ్వానించారు.విద్యార్థులు ఉత్సాహంగా సభ్యత్వం స్వీకరించి, విద్యార్థి ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్‌పై సమీక్ష మత్తు పదార్థాల నివారణకు సమన్వయంతో చర్యలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):**






జాతీయ నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ) 6వ వార్షికోత్సవ కార్యక్రమాల నిర్వహణకు సూర్యాపేట జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, వివిధ శాఖల అధికారులు బుధవారం ఎన్ఐసీ మీటింగ్ హాల్ నుంచి జాతీయ స్థాయి వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో సెప్టెంబర్ మూడో లేదా నాల్గవ వారంలో జరగనున్న నషా ముక్త్ భారత్ అభియాన్ 6వ వార్షికోత్సవ జాతీయ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాలపై చర్చించారు.జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, యువత, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు, వివిధ శాఖల సమన్వయంతో అమలు చేయాల్సిన కార్యాచరణపై సమీక్షించారు. సూర్యాపేట జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీఈఓ అశోక్, డీఐఈఓ సులోచనారాణి, డీపీవో యాదగిరి, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ మట్టి పరిమళం - కాళోజి

## - తెలంగాణ భాష యాసకు సాహిత్య వైభవాన్ని తీసుకువచ్చిన ఘనత ఆయనదే

## - ప్రిన్సిపాల్ భీమార్జునారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09,(ప్రజాజ్యోతి):**

కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ మాండలి కానికి గౌరవందక్కిందని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఘనంగా చాటి చెప్పిన తెలంగాణా మట్టి పరిమళం కాళోజీ అని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి పేర్కొన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతినిపురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన తెలంగాణా భాషా దినోత్సవానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాష ప్రత్యేకత, తెలంగాణ మాండలికంలోని మాధుర్యం, జానపద సాహిత్యంలో దాని ప్రాధాన్యతను ముందు తరాలకు అందించే బాధ్యత మనందరిదని సూచించారు. కాళోజీ నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల జీవన విధానాన్ని, వారి భాషను, సమస్యలను సాహిత్యంలో ప్రతిబింబించి ప్రజలను చైతన్యవంతులను చేయడమేకాక , తెలంగాణ ప్రజల నిత్య జీవితంలో వినిపించే పదాలు, సామెతలు, పలుకుబడులు భాషకు తెలంగాణా మట్టి పరిమళాన్ని అద్ది ప్రత్యేకమైన గుర్తింపును అందించారని అన్నారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులే వక్తలుగా మారి కాళోజి బాల్యం గురించి నరేందర్, విద్యాభ్యాసం పై వర్షిత, రాజకీయ జీవిత గురించి వంశీ, ఉద్యమాలు, రచనల గురించి సందీప్, సోమేశ్, రమ్య, రామకృష్ణ, శ్యాం మొదలైన విద్యార్థులు ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకులు డా. లింగరాజు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బది పాల్గొన్నారు.




---

# నీళ్ల వివాదంలో తల్లి కొడుకుపై దాడి





**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)**

నీళ్ల విషయంలో జరిగిన వివాదం తల్లి కొడుకుపై దాడికి దారితీసింది. హుజూర్‌నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది. పక్కింటి వ్యక్తి మాలోతు వెంకన్న దాడి చేయడంతో ఇరిగేలా సైదమ్మ, ఆమె కుమారుడు శ్రీనివాసరెడ్డికి తలలకు తీవ్ర గాయాలయ్యాయి.పోలీసుల వివరాల ప్రకారం.. ఇళ్ల నుంచి నీళ్లు సైదమ్మ ఇంట్లోకి వస్తుండటంతో కొంతకాలంగా ఇరువురి మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న వెంకన్న వేప కర్రతో సైదమ్మ, శ్రీనివాసరెడ్డిపై దాడి చేసినట్లు తెలిపారు. గాయపడిన ఇద్దరినీ హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

